ఎల్లమ్మబండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ వసంతకుమారి

హస్మత్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలకు తక్కువ సంఖ్యలో హాజరైన విద్యార్థులు

మోగిన బడిగంట.. అందని అల్పాహారం

- పలు పాఠశాలల్లో అందని యూనిఫామ్, అసంపూర్తి పనులు
- బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాల పంపిణీ

మియాపూర్, జూన్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024-25 నూతన విద్యాసంవత్సరానికి బుధవారం బడిగంట మోగింది. పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. శేరిలింగంపల్లి మండలంలోమొదటిరోజు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ (అల్పాహారం) అందించలేదు. గత ప్రభుత్వం ఈ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. కాగా తొలిరోజు అన్ని పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులకు నోటుబుక్స్, యూనిఫాంలు అందజేశారు.

కూకట్‌పల్లి మండలం ఎల్లమ్మబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం అందజేశారు. హెచ్ఎం పద్మజ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల కమిటీ సమావేశం నిర్వహించారు.

మూసాపేట డివిజన్‌లో..

మూసాపేట : డివిజన్‌లోని బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కార్పొరేటర్ కే. మహేందర్ విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విశాల, ఉపాధ్యాయులు దీపిక, సరోజని, సత్యనారాయణ, అనిల్, బీజేపీ నాయకులు మల్లేశ్‌గౌడ్, డాకయ్య, స్వామి, భాస్కర్, ఐలయ్య, బసవరాజు పాల్గొన్నారు.

యూనిఫాంలు, పుస్తకాలు అందజేత

మాదాపూర్ : డివిజన్‌లోని చందానాయక్ తండా, ఖానామెట్‌తో ప్రభుత్వ పాఠశాలలతో పాటు హఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో మొదటి రాజు విద్యార్థులు అరకొరగా హాజరయ్యారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల్లో..

కేపీహెచ్‌బీ కాలనీ : వేసవి సెలవుల తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బుధవారం పునఃప్రారంభం కావడంతో... పాఠశాలలు విద్యార్థులతో సందడిగా మారాయి.

పనులు ఆలస్యం..

కూకట్‌పల్లి, బాలానగర్ మండలాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు ఆలస్యంగా సాగుతున్నాయి. రెండు మండలాల్లో కలిపి 64 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. సుమారు 14 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆయా పాఠశాలల్లో సరైన వసతులు లేని వాటిని గుర్తించి.. పనులు చేపట్టారు. అయితే పనులు అసంపూర్తిగా ఉండటంతో పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్..

కూకట్‌పల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో గత ప్రభుత్వ హయయాంలో చేపట్టిన కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి బ్రేక్ పడింది. గత వేసవి సెలవులకు ముందు ఒంటిపూట బడి ప్రారంభం కాగానే...ఉదయం అల్పాహారం(బ్రేక్‌ఫాస్ట్)ను నిలిపివేశారు. మరలా పాఠశాల పునఃప్రారంభమైనప్పటికి బ్రేక్‌ఫాస్ట్‌కు ప్రారంభించలేదు. కాగా ప్రభుత్వ పాఠశాలన్నింటిలో విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థులందరికీ ఏకరూప దుస్తువులను ఉపాధ్యాయ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు.

అందని యూనిఫాంలు

బాలానగర్ : పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. బుధవారం మొదటి రోజు విద్యార్థులు పూర్తి స్థాయిలో హాజరుకాలేకపోయారు. హస్మత్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 40 శాతం మాత్రమే హాజరు కాగా ప్రైమరీ పాఠశాల, ఉర్దూ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను అధ్యాపకులు అందజేశారు. యూనిఫాంలు మాత్రం పాఠశాలలకు చేరలేదు. ఇదిలా ఉంటే ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మాత్రమే కొనసాగుతుందని తెలిపారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభించలేదని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

అరకొర సౌకర్యాల నడుమ..

జగద్గిరిగుట్ట : ప్రభుత్వపాఠశాలల్లో బడిగంటలతోపాటూ సమస్యలు మోతమోగిస్తున్నాయి. తొలిరోజు పాఠశాలలు ఇబ్బందుల నడుమ ప్రారంభమయ్యాయి. సింహభాగం సరస్వతీ నిలయాల్లో తొలగించని చెత్త, అసంపూర్తి పనులు వెక్కిరిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 105 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో కొత్తగా చేరికలతో సుమారు 25వేలమంది పైగా విదార్థులు చదువులు కొనసాగించాల్సి ఉన్నది. కొన్నిచోట్ల సిబ్బంది మరి కొన్ని చోట్ల గదులు సౌకర్యాల కొరత ఉన్నది. 'మన ఊరు మనబడి' పనులు నత్తనడకనే సాగుతున్నాయి. ఆదర్శపాఠశాల కమిటీల నేతృత్వంలో వసతుల కోసం కొన్నింటికి మాత్రమే నిధులు కేటాయించారు. చాలాచోట్ల సగం పనులే పూర్తయ్యాయి.

రంగారెడ్డినగర్ డివిజన్ గురుమూర్తినగర్‌లో ఒకేచోట ఉదయం ప్రైమరీ, మధ్యాహ్నం ఉన్నత పాఠశాల కొనసాగుతున్నాయి. ఇక్కడ గదులు, సిబ్బంది కొరత ఉన్నది. వసతుల కల్పనకోసం రూ.18లక్షలు కేటాయించారు. ఆవరణలో నిర్మాణ వ్యర్థాలు రాకపోకలకు అడ్డంకిగా ఉన్నాయి. చెన్నారెడ్డినగర్‌లో గదులు లోతట్టుగా ఉండడంతో వర్షాకాలం వరదనీరు చేరుతోంది. గాంధీనగర్ ఉర్దూపాఠశాలలో ఆవరణలో రేకుల గది శిథిలావస్థలో ఉన్నది. వర్షాకాలంలోపే పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలోని పాఠశాలలో కొనసాగుతున్న టాయిలెట్ మరమ్మతులు


బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్

చందానాయక్‌తండాలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న సిబ్బంది

జగద్గిరిగుట్ట : గురుమూర్తినగర్ పాఠశాలలో నడవడానికి వీలు లేకుండా ఉన్న నిర్మాణ వ్యర్థాలు

శేరిలింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుదవారం శేరిలింగంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని ఎంఈఓ వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ 'మన ఊరు- మనబడి' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సర్కారీ బడులకు కొత్తరూపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ గురుకుల పాఠశాలలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, భీమయ్య, మహేందర్‌లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం. రాజుయాదవ్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- మసీదుబండ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంత్‌రెడ్డి యూనిఫాంలు, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు సీజ్

పేట్ బషీరాబాద్ ఆర్‌టీఏ కార్యాలయం వద్ద స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఆర్‌టీఏ అధికారులు

కుత్బుల్లాపూర్,జూన్ 14 : పిట్‌నెస్ లేని 14 స్కూల్ బస్సులను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రవాణాశాఖ అధికారులు సీజ్ చేశారు. పాఠశాలల ప్రారంభం అనంతరం విద్యార్థులను స్కూళ్లకు తీసుకెళ్లే బస్సులను పేట్ బషీరాబాద్‌లోని ఆర్‌టీఏ కార్యాలయం వద్ద సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 185 ప్రకారం ప్రామాణిక నిర్దేశిత నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 14 బస్సులను సీజ్ చేసిన్నట్లు జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.రఘునందన్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్స్ బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కూల్ యాజమాన్యం తమ వాహనాలకు తప్పనిసరిగా నిబంధనల మేరకు నడిపించాలని సూచించారు. ఆయన వెంట మేడ్చల్ రవాణాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

జగద్గిరిగుట్ట, జూన్ 12 : రంగారెడ్డినగర్ పరిధిలో వరద ముంపు ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అన్నారు. డివిజన్‌లోని నాలాను బుధవారం కార్పొరేటర్ పరిశీలించి స్థానికులను వివరాలడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి ముంపు తలెత్తకుండా చూస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. స్థానిక నేతలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన

కొండాపూర్, జూన్ 12 : మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కళాకారులు వేసిన పలు చిత్రాలు, ఫోటోగ్రఫీతో ఏర్పాటు చేసిన 'ఏ క్వెస్ట్ ఆఫ్ 10' ఫొటో ఎగ్జిబిషన్‌ను బుధవారం విశ్రాంత ఐఏఎస్ ఆఫీసర్ అజయ్‌మిశ్రా, జేఎన్ఏఎఫ్ఏయూ ప్రిన్సిపాల్ టీ. గంగాధర్ ప్రారంభించారు. అనంతరం చిత్రాలను తిలకించి చిత్రకారులతో కలిసి వాటి వివరాలు, విశిష్టతలను తెలుసుకున్నారు. ఈ ప్రదర్శన జూన్ 20 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

'కార్మికులకు అన్యాయం జరిగితే సహించం'

బాధిత కార్మికుడికి జీతం డబ్బులను అందజేస్తున్న కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 12 : పారిశ్రామికవాడలో కార్మికులకు ఆన్యాయం జరిగితే సహించేది లేదని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. బాలానగర్ పారిశ్రామిక వాడలోని సింగ్ సెక్యూరిటీ కాంటాక్ట్ కంపెనీలో నంద్‌లాల్‌రామ్ గత కొన్నేళ్లు గా సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసి ఇటీవలే మానేశాడు. అయితే నంద్‌లాల్‌రామ్‌కు రావాల్సిన జీతం డబ్బులను ఇవ్వడానికి సదరు కంపెనీ నిర్వాహకుడు నిరాకరించగా.. బాధితుడు కార్మిక సంఘం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. బుధవారం సెక్యూరిటీ సంస్థ నిర్వాహకుడితో మాట్లాడి అతడికి రావాల్సిన వేతన బకాయిలను ఇప్పించాడు. జీతం డబ్బులను ఇప్పించినందుకు కార్మిక సంఘం నాయకులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

వరద ముంపు తలెత్తకుండా క్యాచ్‌పిట్స్ నిర్మించాలి

క్యాచ్‌పిట్స్ నిర్మించాలని అధికారులకు సూచిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, జూన్ 12 : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాలానగర్ డివిజన్‌లో వరద ముంపు తలెత్తకుండా అవసరమైనచోట క్యాచ్‌పిట్స్ నిర్మించాలని బాలానగర్ కార్పొరేటర్ అవుల రవీందర్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్ పరిసర ప్రాంతాల్లో వరద నీటి ఉధృతి తీవ్రంగా ఉన్నందున ముందస్తుగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నాలాల పూడికతీత పనులను సమగ్రంగా చేపట్టాలని, లేకుంటే వరద ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, .ఏఈ రషీద్, నేతలు మహ్మద్ ఖాజా, నరేశ్, రవి, నాగేశ్వర్‌రావు, యాదగిరి రెడ్డి, రాము, సోఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం..

కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్)కి సమస్యలను విన్నవిస్తున్న మహిళలు

దుండిగల్,జూన్ 12 : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన మహిళలు, పలువురు నాయకులు బుధవారం కేఎస్ఆర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.

కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణకు వినతులు

దుండిగల్,జూన్ 12 : బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన ప్రజలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ఆక్రమణల తొలగింపు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 12 : కేపీహెచ్‌బీ కాలనీ 2,3వ రోడ్ల ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు మూసాపేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు డిమాల్యూయేషన్ స్క్వాడ్ సహాయంతో కాలనీలోని సర్వీస్ రోడ్డు, నేతాజీ పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన డబ్బాలను, గుడిసెలను జేసీబీతో తొలగింపజేశారు. ఎవరైనా రోడ్డును అక్రమిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

కార్మికులకు ఉచిత వైద్యపరీక్షలు

జగద్గిరిగుట్ట, జూన్12 : కార్మిక శాఖ నిర్వహించే ఉచిత వైద్యసేవలను కార్మికులంతా వినియోగించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. జగద్గిరిగుట్టలో బుధవారం లేబర్‌కార్డుదారులకు ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. ఫలితాల అనంతరం అవసరమైనవారికి వైద్యసహాయం అందుతుందని తెలిపారు. ఏఐటీయూసీ, భవన నిర్మాణ సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, హరినాథ్, ప్రవీణ్, శ్యామ్యూల్, కార్మికులు పాల్గొన్నారు.

వర్షాకాలం.. అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షాసమావేశం

క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ , జూన్ 12 : అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంలో అధికారులు మరింత శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సూచించారు. వివిధ విభాగాల అధికారులంతా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, భారతీనగర్ డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మియాపూర్ క్యాంపు కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే గాంధీ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కడా వర్షపు నీరు నిల్వకుండా తగిన చర్యలు చేపట్టాలని, నాలాలు, డ్రైనేజీల్లో వ్యర్థాలను తొలగించి వరద నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. కాలనీలలో అంతర్గత రహదారులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట నూతన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. వర్షాలకు రహదారులు దెబ్బతినే ప్రాంతాల్లో మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. మాన్‌సూన్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి అవసరమైన చోట ముంపు ముప్పు లేకుండా చర్యలు చేపట్టాలని చూడాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, ఈఈలు శ్రీనివాస్, రాజు,డీఈలు రమేశ్, దుర్గాప్రసాద్, స్రవంతి, విశాలాక్షి, ఏఈలు సునీల్, జగదీశ్,ప్రశాంత్, ప్రతాప్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం విడుదల చేయాలి

రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు ఎల్.మాణిక్యరెడ్డిని సన్మానిస్తున్న ట్రెటా ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జూన్ 12 : పెండింగ్‌లో ఉన్న మూడు డీఆర్ఎసీలు(కరువు భత్యం) త్వరగా విడుదల చేయాలని తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయీస్ అండ్ టీచర్స్ అసోషియేషన్ కుత్బుల్లాపూర్‌శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ట్రెటా ప్రతినిధులు బుధవారం సాయిసంకల్పనగర్ సుచిత్రలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెన్షనర్ల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. వేతన స్థిరీకరణ కమిటీ నుంచి రిపోర్ట్ తెప్పించుకొని పీఆర్‌సీని విడుదల చేయాలని, హెల్త్ కార్డులు అన్ని అసుపత్రుల్లో అన్ని చికిత్సలకు వర్తింపజేయాలని, కమ్యూటేషన్‌ను 12 ఏండ్లకు కుదించాలని, రూ. 398వేతనంతో పని చేసిన వారందరికీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రెటా నాయకులు సీహెచ్ బాలచందర్, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు ఎల్.మాణిక్యరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజయ్యగౌడ్, ఆర్థిక కార్యదర్శి దశరథరామశర్మ, ఉపాధ్యక్షుడు జగన్నాథం పాల్గొన్నారు.

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి..

బాలానగర్ , జూన్ 12 : శివశంకర్‌నగర్‌లో కలుషితనీరు సరఫరా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ జలమండలి అధికారులకు సూచించారు. బుధవారం స్థానికుల విజ్ఞప్తి మేరకు శివశంకర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటించి సమస్యను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాగునీరు కలుషితం కాకుండా అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంచి భిక్షపతి, బస్వరాజ్, డేవిడ్, శ్రీను, సాయినాథ్ గౌడ్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చేదబావి కబ్జాదారులపై చర్యలు తీసుకోండి..


దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావుకు ఫిర్యాదు చేస్తున్న గాగిళ్లాపూర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు

దుండిగల్,జూన్ 12: గ్రామకంఠం భూమిలోని చేదబావి(మంచినీటి బావి)ని పూడ్చి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గాగిళ్లాపూర్ అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ కే. సత్యనారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు గాగిళ్లాపూర్‌లోని ఎస్సీ బస్తీలో 120గజాల స్థలంలో ఉన్న చేదబావిని పూడ్చివేసి కబ్జాచేయడంతోపాటు పనులు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజాఅవసరాల నిమిత్తం వినియోగించాలని వారు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, M/s. సహస్ర ఫార్మా కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ డైరెక్టర్లు 1) శ్రీ పెన్మెత్స ఆంజనేయ రాజు తండ్రి శ్రీ పెన్మెత్స జగన్నాధ రాజు & 2) శ్రీ వెంకట విజయ్ కుమార్ రాజు గాదిరాజు తండ్రి శ్రీ సత్యనారాయణ రాజు గాదిరాజు యొక్క తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామం, ఐడిఎ బాచుపల్లి వద్ద గల సర్వే నం.333లోని ACC ప్లింత్ ఏరియా 3000.0 చ.అడుగులు కలిగిన, 1870.08 చదరపు గజాలు లేదా 1563.38 చ.మీటర్ల విస్తీర్ణపు డోర్ నం. 8-58/B/భాగం (దక్షిణం వైపు) గల ఇండస్ట్రియల్ షెడ్ యావత్తు మరియు **సంబంధులు: ఉత్తరం:** శ్రీ చింతా వెంకటేశ్వర రావుకు విక్రయదారుచే విక్రయించబడిన ఇండస్ట్రియల్ షెడ్ డోర్ నం. 8-58/B/భాగం (ఉత్తరం వైపు) యొక్క భాగం, **దక్షిణం:** 30'-0'' వెడల్పు రోడ్డు, **తూర్పు:** సర్వే నం. 335లో కవర్ చేయబడిన భూమి, **పశ్చిమం:** 30'-0'' వెడల్పు రోడ్డు గల దానిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు ఉద్దేశిస్తున్నారు.

ఎవరైనా ఏదైనా అభ్యంతరం/బైటిల్/క్లెయిమ్/ప్రయోజనం కలిగి వుంటే, వారు వ్రాతపూర్వక అభ్యంతరాలతో 7 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించవలెను. ఎటువంటి అభ్యంతరాలు అందని పక్షంలో, నా క్లయింటు సేల్ డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు మరియు ఆ తరువాత ఎటువంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు.

సం/- దేవకర్. పి, న్యాయవాది
ప్లాట్ నం.180/P, త్రిమూర్తి కాలనీ, రోడ్ నం.4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500026.
ఫోన్ (O): 27055585/27716501/27731757/ 27735558. మొబైల్: 9849025380

BEFORE DISTRICT CONSUMER DISPUTES REDDRESSAL COMMISSION RANGAREDDY DISTRICT AT LB NAGAR
CC No.470 of 2023

Between:
Mr.Nadimpalli Veera Venkata Subbaraju Varma s/o. Mr.N.Satyanarayana Raju aged about 50 years R/o. HNo.39, Sri Balaji West County, Near Castle Town School, Nizampet, RR district Hyderabad-500090 Complainant

AND:
1. Ms.Main Street Infra (P) Ltd Rep. by its Managing Director Mr.Srinivas Kakarla s/o. Mr.KVG Rao aged about 43 years O/o16-2-23/2, 6 th floor, PNR High Nest Nizampet, Hyderabad-500090
2. Mr.Srinivas Kakarla s/o. Mr.KVG Rao aged about 43 years Managing Director Ms.Main Street Infra (P) Ltd O/o16-2-23/2, 6 th floor, PNR High Nest Nizampet Hyderabad-500090
Opposite Parties

The complainant has filed a consumer complaint against opposite parties herein before honorable District Consumer Disputes Redressal Commission Ranga Reddy district at LB Nagar Hyderabad thereby honorable commission vide its orders dt.3-6-2024 has directed to take out notice on opposite parties by way of paper publication.
That the opposite parties are advised to take notice and appear before honorable Ranga Reddy Consumer Disputes Redressal Commission at LB Nagar on 18-7-2024 by 10.30 AM for cause of any reply otherwise honorable commission may proceed with CC proceedings and will decide on ex party as per law.

V.Appa Rao, Advocate
HNo.1-10-38/2/4/A; PentHou